

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## సర్ కార్యక్రమాన్ని పరిశీలించిన డిప్యూటి సిఈఓ



**కావలి, జులై 10 ప్రభాతవార్త** :సర్ ప్రక్రియలో భాగంగా శుక్రవారం రూరల్ మండలం మన్నంగి దిన్నెగ్రామంలో డిప్యూటి సిఈఓ వై.బ్రహ్మయ్య పర్యటించి బిఎల్ఓ, బిఎల్ఏలను సర్ ప్రక్రియను ఏ విధంగా నమోదు చేస్తున్నారు తదితర అంశాలపై ఆరా తీశారు. అనంతరం వారికి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ముజఫర్ రహీం, విఆర్ఓ పంచాయతీ కార్యదర్శి బిఎల్ఓలు, బిఎల్ఏలు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రారంభం



**దుత్తలూరు జులై 10 ప్రభాతవార్త** : మండలంలోని తెడ్డుపాడులో నూతనంగా నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను శుక్రవారం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రారంభించారు. 30.80 లక్షలతో భవనాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామీణ ప్రజలకు వౌద్యసేవలు అందుబా టులో ఉంటాయన్నారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటి డిఎంహెచ్ఓ బ్రిజిత, వైద్యాధికారులు డాక్టర్ హరీష్‌రెడ్డి, డాక్టర్ అయూబ్, అప్సర్, ఎంపిడిఓ మల్లికార్జున,ఎంపిటిసి దయానందం నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు తెలుసుకున్నా త్వరలోనే పరిష్కరిస్తా

### సర్ ప్రోగ్రాం వేగవంతం చేయండి : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**బుచ్చి జులై 10 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని టిడిపి కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు. మండలంలోని ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. అలాగే సర్ " ప్రోగ్రామ్‌ని త్వరితగతని పూర్తి చేయాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్ద నుండి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీని ఆమె క్షుణ్ణంగా పరిశీలించి ప్రతి అర్జీ సమస్యను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. అనంతరం కోవూరు నియోజకర్గంలో సర్ ప్రోగ్రామ్ పురోగతిని పరిశీలించారు. కోవూరు మండలంలో 75 శాతం, కొడవలూరులో 72.39, ఇందుకూరుపేటలో 72.2 శాతం, బుచ్చిరూరల్ 71.2 శాతం విడవలూరులో 67.54 శాతం పూర్తి కాగా బుచ్చి టౌన్‌లో కేవలం 63.4 శాతం మాత్రమే పూర్తి అయిందని తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెంలోని నాయకులందరు ఈకార్యక్రమంలో చురుక్కుగా పాల్గొని ఏ వార్డులో సర్ ప్రోగ్రామ్ వెనుక బడకుండా పూర్తి స్దాయిలో కృషి చేయాలని సూచించారు. నియోజకర్గంలో మొత్తం 2,69,146 మంది ఓటర్లు ఉండగా ఇప్పటి వరకు 2,66,838 ఎన్యుమరేషన్ ఫామ్‌లను పంపిణి చేసి 99.14 శాతం చేయడం అభినందనీయమనిఅన్నారు అయితే ఇందులో 1,97000 పామ్‌లు మాత్రమే డిజిటలైజేషన్ (72) శాతం అయ్యాయయని మిగతా పనిని కూడా నాయకులు వేగవంతంగా చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఓటర్లను తొలగించే ప్రసక్తి ఉండదని ఆమె తెలిపారు. ఇతర ప్రాంతాలకు పనులపైన వెళ్ళినవారిని గుర్తించి వారిని పిలిపించి ఓటర్ నమోదు చేయించాలని ఆమె సూచించారు ..ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా, వవ్వేరు బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయలక్ష్మీ ,దొడ్ల కోదండరామిరెడ్డి పార్లమెంటరీ ఉపాద్యాక్షులు ఎం.వి శేషయ్య, మురళీ,టౌన్ అద్యక్షులు గుత్తా శ్రీనివాసులు,గౌరవాద్యాక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి,వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, కౌన్సిలర్ తాళ్ళ వైష్ణవి, క్లష్టర్ ఇంచార్జి వింజం రామానాయుడు, పలువురు టిడిపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు



# ఎస్ఐఆర్ ఓటర్ల డిజిటలైజేషన్ ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఆత్మకూరు,జులై10,ప్రభాతవార్త:**ఆత్మకూరు నియోజకవర్గంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ఓటర్ల డిజిటలైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. డిజిట లైజషన్ పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించి క్షేత్రస్థాయిలో చేపడుతున్న చర్యలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గంలో ఇప్పటికే 84శాతం డిజిటలైజేషన్ పూర్తి కావడంపై లెక్టర్ అధికారులను అభినందించారు. జిల్లాలో మొత్తం 76శాతం డిజిటలైజేషన్ పూర్తికాగా ఆత్మకూరు జిల్లా స్థాయిలో ముందంజలో నిలవడం సంతోషకరమన్నారు. మిగిలిన డిజిటలైజేషన్ ప్రక్రియను శని, ఆదివారాల్లో కూడా వేగవంతంగా పూర్తి చేయాలని బిఎల్ఓలు, సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ఓటరు వివరాలు ఖచ్చితంగా నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. జాడతెలియని ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించి వాస్తవ పరిస్థితులను నిర్ధారించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఓటర్లు, డిజిటలైజేషన్ ప్రక్రియకు పూర్తి సహకారం అందించి తమ వివరాలను సకాలంలో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్లా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ బి.పావని, తహసిల్దార్ పద్మజాకుమారి, మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్, ఎంపిడిఓ , ఇతర అధికారులు , విఆర్ఓలు , బిఎల్ఓలు పాల్గొన్నారు.



# ఆర్టీసీలో ఉచిత వైద్యశిబిరం



**నెల్లూరు, జూలై 10, ప్రభాతవార్త -విద్య** నేడు నగరంలోని స్థానిక ఆర్టీసీ ప్రధాన బస్టాండులో తమ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో సంస్థలోని ఉద్యోగులు, అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత మోగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పాల్గొని రిబ్బన్ కట్‌చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆర్టీసీలో ఉద్యోగుల ఆరోగ్యం వైద్యశిబిరాన్ని నిర్వహించటం సంతోషంగా ఉందన్నారు. అలాగే అడిగిన వెంటనే శిబిరాన్ని నిర్వహించేందుకు ముందుకు వచ్చిన వైద్యశాలల నిర్వాహకులను ఆయన అభినందించారు. అనంతరం జయభారత్, ఎల్వీ ప్రసాద్ ఐ, నారాయణ వైద్యశాలలకు చెందిన న్యూరాలజీ, ఐ, డెంటల్, జనరల్ మెడిసిన్, ఆర్థో, గైనకాలజీ తదితర విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొని సిబ్బందికి ఈసిజీ, బిఆర్ఎస్, బిపి, సుగర్, హెచ్‌బి వంటి పరీక్షలను ఉచితంగా చేశారు. కాగా 390మందికి పైగా ఈ శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, ఆర్టీసీ రీజనల్ మేనేజర్ షేక్.షమీమ్, డిఎంలు వెంకటేశ్వర్లు, కరీమున్నీసా, సిఐలు సునీత, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# సీబీఎన్ సమక్షంలో అమరావతిలో ఘనంగా పీపుల్స్ లీడర్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు



**నెల్లూరు, జూలై 10, ప్రభాతవార్త - వైద్యం** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిఎం స్వహస్తాలతో కేక్ కట్ చేయించి రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి, రైతు పక్షపాతిగా నెల్లూరు జిల్లా అభివృద్ధి ప్రదాతగా, ప్రజల మని షిగా పేరొందిన పీపుల్స్ లీడర్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలను ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సహచర మంత్రులు పాల్గొని కేక్ కట్ చేసి మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలు, ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# మహిళ సర్జరీకి ప్రభుత్వం రూ.1.50 లక్షలు అందజేత

### - కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రత్యేక చొరవ

**నెల్లూరు, జూలై 10, ప్రభాతవార్త - వైద్యం** ఆర్థిక స్థోమత లేక తీవ్ర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరులోని వీపీఆర్ కార్యాలయంలో శుక్రవారం కోవూరు, కొడవలూరు మండలం, తలమంచి, తుమ్మలవారితోపు ఎస్టీ కాలనీకి చెందిననంబూరు అంజమ్మకురూ.1,50,000 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ఓసీను ఎమ్మెల్యే అందజేశారు. అంజమ్మ కొంతకాలంగా రెండు కాళ్లలో తీవ్రమైన రక్తనాళాల వ్యాధితో బాధపడుతున్నారు. ఈ వ్యాధి తీవ్రత దృష్ట్యా వైద్యులు ఆమె రెండు కాళ్లకు శస్త్రచికిత్స చేయాలని సూచించారు. బాధితురాలి కుటుంబ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా, వైద్య ఖర్చుల కోసం వారు కోవూరు ఎమ్మెల్యేని ఆశ్రయించి తమ బాధను చెప్పుకున్నారు. ఎమ్మెల్యే తక్షణమే స్పందించి, బాధితురాలికి సహాయం చేయాల్సిందిగా ముఖ్యమంత్రి కార్యాలయానికి సిఫార్సు లేఖ పంపారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం నుంచి రూ. 1,50,000ల ఎల్ఓసీ మంజూరైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు తమ వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని, అర్హులైన నిరుపేదలు ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధిని వినియోగించుకోవాలని కోరారు. తమకు అండగా నిలిచి, సకాలంలో ఆర్థిక సహాయం అందేలా చొరవ తీసుకున్న ఎమ్మెల్యేకి, ప్రభుత్వానికి నంబూరు అంజమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## మరమ్మత్తుల కోసం అంగన్‌వాడీల నిరీక్షణ



**ఉదయగిరి, జులై 10, ప్రభాతవార్త** : ఉదయగిరి మండల పరిధిలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలు సొంత భవనాలు శిథిలావస్థకు చేరడంతో అద్దె భవనాలలో కొనసాగుతున్నాయి. సరైన వసతులు లేక చిన్నారులు సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై ఐసీడీఎస్ సీడీపీవో పుణ్యవతి స్పందిస్తూ ఉదయగిరి పరిధిలో 17 సొంత అంగన్‌వాడీ భవనాలు అనుమతులు కోసం వీబీజీ రామ్ జీ పథకం కింద ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అలాగే కొన్ని కొత్త భవనాలు మంజూరు కొరకై గత ప్రభుత్వంలో శాంక్షన్ అయి నిలిచిపోయిన సంగతి తెలిసిందే. పాత భవనాల మరమ్మత్తులు కొత్త భవనాలకు ప్రతిపాదనలు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రభుత్వం త్వరగా నిధులు మంజూరు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# నెల్లూరు విద్యుత్ భవన్‌లో ఏజీ ఆడిట్ విజయవంతంగా ముగింపు



**నెల్లూరు, జూలై 10, ప్రభాతవార్త - వైద్యం** నెల్లూరు విద్యుత్ భవన్‌లో నెల్లూరు టౌన్ డివిజన్, ఆత్మకూరు డివిజన్లకు సంబంధించి జూన్ 17 నుంచి జూలై 10 వరకు నిర్వహించిన అకౌంటెంట్ జనరల్ ఆడిట్ శుక్రవారంతో విజయవంతంగా ముగిసింది. ఆడిట్ ముగిసిన సందర్భంగా ఏజీ ఆడిట్ బృందం సభ్యులు నెల్లూరు జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రంని మర్యాదపూర్వకంగా కలిసి ఆడిట్ నిర్వహణకు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఏజీ ఆడిట్‌ను సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ సాయిరాం దాస్ ఆధ్వర్యంలో నెల్లూరు సర్కిల్‌లో నిర్వహించారు. ఆడిట్ బృందంలో ఆదిత్య కుమార్, అపూర్వ మ్యాచ్యూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రంతో పాటు సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ పాల్గొన్నారు. ఏజీ ఆడిట్ విజయవంతంగా పూర్తికావడానికి సహకరించిన సంబంధిత అధికారులు, ఉద్యోగులు సిబ్బందిని సూపరింటెండింగ్ ఇంజనీర్ అభినందించారు.

## విద్యుత్ చౌర్యం, అదనపు లోడ్, ఆక్వా బకాయిల వసూళ్లపై జిల్లా స్థాయి సమీక్ష



**నెల్లూరు, జూలై 10, ప్రభాతవార్త - వైద్యం** : నెల్లూరు విద్యుత్ భవ న్‌లోని జిల్లా సూపరిం టెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రం ఛాంబర్‌లో శుక్రవారం జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రం, కార్పొరేట్ కార్యాలయం సూపరింటెండింగ్ ఇంజనీర్ హేమలత సంయుక్తంగా జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న విద్యుత్ చౌర్యం కేసులకు సంబంధించిన బకాయిలను వేగవంతంగా వసూలు చేయాలని, అదనపు లోడ్ కేసులకు సంబంధించి న వసూళ్లను మరింత పెంచాలని అధికారులకు సూచించారు. జేఎండీ (విజిలెన్స్) ఆదేశాల మేరకు జిల్లాలో పేరుకుపోయిన ఆక్వా విద్యుత్ బకాయిలను ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన వసూలు చేయాలని, ఇందుకోసం క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలు చేపట్టి నిర్ణీత లక్ష్యాలను సాధించాలని అధికారులను ఆదేశించారు. వసూళ్ల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, పెండింగ్ కేసులను ప్రాధాన్యతతో పరిష్కరించిశాఖ ఆదాయాన్ని పెంచేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధాకర్, సీనియర్అకౌంట్స్ ఆఫీసర్మురళి, అకౌంట్స్ ఆఫీసర్ విజిత, జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, రెవెన్యూ అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డికి ఎన్నికలపై కనీస అవగాహన లేదు

### - వైఎస్సార్సీపీ ఆరోపణలపై డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ఫైర్



**నెల్లూరు, జూలై 10, ప్రభాతవార్త - వైద్యం** ఎన్నికలపై ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డికి కనీస అవగాహన లేదని,వైఎస్సార్సీపీ నాయకులు చేస్తున్న ఆరోపణలపై డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ఫైరయ్యారు. సర్ ప్రక్రియలో ఓట్ల తొలగింపు ఉండదని అవగాహన లేకుండా మాట్లాడొద్దు అని వైఎస్సార్సీపీ నాయకులకు హితవు పలికారు. అలాగే మంత్రి నారాయణపై ఇసుక ఆరోపణలు ముమ్మాటికీ అబద్ధమన్నారు. మీడియా ముందుకు వచ్చే ముందు వాస్తవాలు తెలుసుకోండని వైఎస్సార్సీపీకి రూప్ కుమార్ హితవు పలికారు. నెల్లూరులో ఓటర్ల జాబితా సవరణ సర్ ప్రక్రియపై ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి చేస్తున్న ఆరోపణలను డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. మీడియా ముందుకు వచ్చే ముందు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. జూన్ 15 నుండి జూలై 14 వరకు జరుగుతున్న సర్ ప్రక్రియలో ఓట్ల తొలగింపుగానీ, చేర్పుగానీ ఉండదని, కేవలం ఓటర్ల వివరాల సేకరణ, డిజిటలైజేషన్ మాత్రమే జరుగుతుందని స్పష్టం చేశారు. నెల్లూరు నగర నియోజకవర్గంలో ఇప్పటికే 72 శాతానికి పైగా డిజిటలైజేషన్ పూర్తయిందని, కలెక్టర్ ప్రతిరోజూ ఈ వివరాలను అన్ని పార్టీలకూ అధికారికంగా అందిస్తున్నారని చెబుతూ, ఏ ఒక్క వైఎస్సార్సీపీ కార్యకర్తకైనా ఎన్యుమరేషన్ ఫారం అందలేదని నిరూపించగలరా అని సవాల్ విసిరారు. 47వ డివిజన్‌లో వైఎస్సార్సీపీ నాయకులే స్వయంగా బీఎల్ఓల పక్కన కూర్చుని ఫారాలు పూర్తి చేయిస్తున్నారని, 238వ బూత్ ప్రక్రియపై అనుమానాలు ఉంటే వారి పార్టీ కార్పొరేటర్ నాగార్జునని అడిగి తెలుసుకోవాలని సూచించారు. కేవలం 20 వేల ఓట్లతో గెలిచిన చంద్రశేఖర్ రెడ్డికి సాధారణ ఎన్నికలపై అవగాహన లేదన్న ఆయన, నెల్లూరులోని రామ్మూర్తి నగర్ డోర్ నెంబర్ 156 43లో కనీసం ఇల్లే లేకపోయినా ఏకంగా 28 దొంగ ఓట్లు ఉన్నాయని, ఇలాంటివి నగరంలో మరెన్నో ఉన్నాయని ధ్వజమెత్తారు. అలాగే మంత్రి నారాయణపై చేస్తున్న ఇసుక అక్రమాల ఆరోపణలు అబద్ధమని, మంత్రి నారాయణ విజన్ ప్రజలకు తెలుసన్నారు. గతంలో 4 వేలు ఉన్న ట్రాక్టర్ ఇసుకను నారాయణ చొరవ తీసుకుని కేవలం 1,200లకే పేదలకు అందేలా చేశారని గుర్తు చేస్తూ, అభ్యంతరాలు ఉంటే అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలి తప్ప అసత్యాలు ప్రచారం చేయవద్దని హితవు పలికారు.

## 12, 13వ తేదీల్లో రాష్ట్ర సమాచార కమిషనర్ ఒంటేరు రవిబాబు నెల్లూరు పర్యటన

నెల్లూరు, జూలై 10, ప్రభాతవార్త - కలెక్టరేట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ ఒంటేరు రవిబాబు ఈ నెల 12, 13 తేదీల్లో జిల్లాలో పర్యటించనున్నట్లు కలెక్టర్ హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పర్యటనలో భాగంగా జూలై 12వ తేదీ ఆదివారం సాయంత్రం నెల్లూరుకు చేరుకోనున్నారు. జూలై 13వ తేదీన జిల్లాలోని పలు ప్రభుత్వ శాఖలు, కార్యాలయాలను సందర్శించి తనిఖీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం-2005 అమలవుతున్న తీరు, ప్రజలకు సమాచారం అందించే విధానం, దరఖాస్తుల పరిష్కారం, రికార్డుల నిర్వహణ, చట్టంలోని నిబంధనల అమలును క్షేత్రస్థాయిలో పరిశీలన చేయనున్నారు.

## నైపుణ్యాల అభివృద్ధితో సమర్థత పెరుగుతుంది



**కోవూరు, జూలై 10 ప్రభాతవార్త :** కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం కోవూరు నియోజకవర్గ స్థాయి , మండల స్థాయి అధికారులకు కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రిసోర్స్ పర్సన్‌లు మాట్లాడుతూ ఈ శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశం అధికా రుల యొక్క లక్ష్యాలను సమర్థవంతంగా సాధించడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలు సామర్థ్యాలను మెరుగుపరచేందుకే అన్నారు. ఇటువంటి శిక్షణా శిబిరాల వలన సరికొత్త విధానాలు, సాంకేతికతలపై మరింత అవగాహన కల్పించేందుకు ఉపయోగపడుతుందన్నారు. డిజిటల్ అక్షరాస్యత, ఐటీ ప్రాజెక్టు నిర్వహణ, వివిధ అభివృద్ధి పథకాలను, ఈ గవర్నెన్స్ ప్రాజెక్టులను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సమర్థవంతమైన కమ్యూనికేషన్ ప్రాజెక్టు ప్లానింగ్ తదితర వాటిని సహాయపడుతుందన్నారు. ఈ సందర్భంగా వీడియో ద్వారా పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు, వివిధ శాఖల అధికారులు, ఏఈలు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో శుభదిన్ కా తిథి భోజన్



**కోవూరు, జూలై 10 ప్రభాతవార్త :** కోవూరులోని లైబ్రరీ సెంటర్‌లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ప్రముఖ కవి పండితులు ఆలూరు శిరోమణి శర్మ దంపతులు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మామిడిపంపిణీ చేశారు.కవి పండితులు ఆలూరు శిరోమణి శర్మ మాట్లాడుతూ తమ సోదరి యొక్క జయంతి సందర్భంగా ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయడం జరి గిందన్నారు. ఇటువంటి అవకాశం ఇచ్చిన పాఠశాల ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతు న్నామన్నారు.

## ఆదర్శ పాఠశాలను పరిశీలించిన డైట్ కళాశాల లెక్చరర్



**సీతారామపురం జులై 10 ప్రభాతవార్త :** స్థానిక ఆదర్శ పాఠశాలను శుక్రవారం పల్లెపాడులోని ప్రభుత్వ డైట్ కళాశాల లెక్చరర్ పిఎ శ్రీరాష్ట పాఠశాలలో సమీక్షా సభ్యులు సయ్యద్ సమీర్ సందరించారు. ఆదర్శ పాఠశాలలోని ప్రయోగశాల,వృత్తి, విద్య కార్యక్రమాలు ఇతర సహ పాఠ్యంశాలు కార్యక్రమాలను పరిశీలిం చారు. విద్యార్థుల, విద్యాప్రమాణాలు అభ్యసన,కృత్యాలను పరిశీలించారు.పిఎంశ్రీ కార్యక్రమం యొక్క 21 అంశాల అమలు తీరును గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాలలోని లెక్చరర్లు, ఉపాధ్యాయులకు వాటి నిర్వహణ కోసం తీసుకోవాల్సిన సూచనలను తెలియజేసి నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిఫల్ సమీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం మృతి చెందడం పార్టీకి తీరని లోటు



**చిల్లకూరు, జూలై 10, ప్రభాతవార్త :** చిల్లకూరు మండలంలోని పారిచర్ల వారి పాలెం చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం మృతి చెందడం పార్టీకి తీరని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ వెలగపూడి సుబ్రహ్మణ్యేశ్వర నాయుడు అకాల మరణాన్ని చింతిస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్నిస్తూ, ఎల్లవేళలా ఆ కుటుంబానికి భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నానన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటూ, పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు భరోసాను కల్పిస్తూ, పారిచర్లవారి పాలెం గ్రామంలో పార్టీని ముందుకు నడిపిస్తున్న మీకు చిల్లకూరు మండలం తెలుగుదేశం పార్టీ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసారు. మీలాంటి నాయకులను కోల్పోవడం తెలుగుదేశం పార్టీకి తీరని లోటుని భావిస్తున్నామన్నారు.

## ప్రజా దర్బార్‌లో సమస్యలపై అర్జీల స్వీకరణ



**గూడూరు, జూలై 10, ప్రభాతవార్త :** ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కారమే లక్ష్యంగా ప్రతి నెల ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎక్కువగా రెవిన్యూ శాఖలో ఫిర్యాదులు వస్తున్నాయని త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని పి4 కార్యాలయంలో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. నాయకులు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. పలు గ్రామాల నుండి ప్రజలు వచ్చి తమ సమస్యలను ఎమ్మెల్యేకి తెలియజేశారు. అధికారులతో మాట్లాడి కొన్ని సమస్యలు అక్కడికక్కడే ఎమ్మెల్యే పరిష్కరించారు. నూతనంగా ప్రభుత్వ మంజూరు చేసిన ఇంటి పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రజా దర్బారులో ప్రజల తమ సమస్యలు తెలియజేశారని రెవెన్యూ శాఖలో ఎక్కువగా సమస్యలు ఉన్నాయని న్యాయబద్ధంగా ఉన్న వాటిని తప్పక పరిష్కరిస్తామని తెలిపారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని పార్టీలకతీతంగా పేదవారందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రజాదర్బార్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంపీడీవో మధుసూదన్ రావు, నాయకులు కిరణ్ కుమార్, శ్రీనివాసులు, వెంకటేశ్వరరాజు, అబ్దుల్ రహీం, వైయస్సార్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెల 21న డిఆర్‌డబ్ల్యూలో జాబ్ మేళా



**గూడూరు, జూలై 10, ప్రభాతవార్త :** నిరుద్యోగులు అందరికీ ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఈ నెల 21వ తేదీ గూడూరు డి.ఆర్. డబ్ల్యూ మహిళా కళాశాలలో జాబ్ మేళా స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరుగుతుందని నిరుద్యోగులు అందరు అవకాశాన్ని వినియోగించుకోవాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే సునీల్ కుమార్ కోరారు. గూడూరు పట్టణంలోని పి4 కార్యాలయం వద్ద జాబ్ మేళా పోస్టర్‌ను ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీ డిఆర్ డబ్ల్యు మహిళా కళాశాలలో జాబ్ మేళా జరుగుతుందని పలు కంపెనీల ప్రతినిధులు హాజరవుతారని సుమారు 13 వందల ఉద్యోగాలు ఉన్నాయని తెలిపారు. భవిష్యత్తులో గూడూరు నియోజకవర్గంలో అనేక పరిశ్రమలు వస్తున్నాయని నిరుద్యోగులందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నాయకులు కిరణ్ కుమార్, శ్రీనివాసులు, వెంకటేశ్వరరాజు,అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రారంభం



**దుత్తలూరు జులై 10 ప్రభాతవార్త :** మండలంలోని తెడ్డుపాడులో నూతనంగా నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్‌ను శుక్రవారం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రారంభించారు. 30.80 లక్షలతో భవనాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామీణ ప్రజలకు వౌద్యసేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్ఓ బ్రిజిత, వైద్యాధికారులు డాక్టర్ హరీష్‌రెడ్డి, డాక్టర్ అయాబ్, అప్సర్, ఎంపిడిఓ మల్లికార్జున,ఎంపిటిసి దయానందం నాయకులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమమే ధ్యేయం



**గూడూరు, జూలై 10, ప్రభాతవార్త :** లెవన్ నాట్ ఫోర్ యూనియన్ ఎటువంటి రాజకీయ పార్టీలకు అనుబంధం లేకుండా కార్మికుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తోందని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు తెలిపారు. గూడూరు సమీపంలోని డివిజన్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గూడూరు పట్టణ సమీపంలోని గోగినేనిపురంలో ఏర్పాటై ఉన్న విద్యుత్ డివిజన్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్వర్యంలో లెవన్ నాట్ ఫోర్ యూనియన్ జెండాను జిల్లా కార్యదర్శి కొండపల్లి శ్రీనివాసులు ఆవిష్కరించారు. ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షుడు షేక్ నజీర్ ఖాన్ హాజరయ్యారు. అనంతరం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో లెవన్ నాట్ ఫోర్ యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అక్కడ జరిగిన సర్వసభ్య సమావేశంలో నాయకులు, కార్మికులు విరివిగా పాల్గొన్నారు. 12 మందితో కూడిన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా శ్రీధర్, డివిజనల్ కార్యదర్శిగా జి.శివశంకర్, వర్కింగ్ అధ్యక్షుడిగా సురేష్, కోశాధికారిగా సుజాతను ఎన్నుకున్నారు. నూతన కమిటీ ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. అనంతరం జిల్లా నాయకులు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, పర్మినెంట్ ఉద్యోగులకు పీఆర్‌సి కమిటీని ఏర్పాటు చేసి త్వరగా పీఆర్‌సి ఇవ్వాలన్నారు. ఇతర న్యాయమైన సమస్యలను త్వరగా పరిష్కరించాలని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాంత్, శ్రీధర్ కుమార్, విజయకుమార్, సింగంశెట్టి శ్రీనివాసులు, నిరంజన్ బాబు, అనీల్, వేణు, భాస్కర్, నటరాజ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌వి రావుకి ఘన స్వాగతం



**గూడూరు, జూలై 10, ప్రభాతవార్త :** హాంగ్ కాంగ్‌లో జరిగిన లయన్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ వైస్ గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొని గూడూరుకి విచ్చేసిన ఎంజెఎఫ్ లయన్, ఆర్‌వి రావు గూడూరులోని లయన్స్ క్లబ్ సభ్యులందరూ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆర్.వి రావు మాట్లాడుతూ హాంగ్ కాంగ్‌లో జరిగిన విషయాలని క్లబ్ లోని సభ్యులందరితో షేర్ చేసుకోవడం జరిగింది. 210 దేశాలకు పైగా పాల్గొన్న ఇంటర్నేషనల్ కన్వెన్షన్‌లో పాల్గొనడం గూడూరు నుంచి ఆయనకి దక్కిన మహాభాగ్యంగా పేర్కొన్నారు.

## అంగన్వాడీలకు సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలి

**- నగరంలో అంగన్వాడీల ర్యాలీ,కలెక్టరేట్ ఎదుట ధర్నా**



**నెల్లూరు, జులై 10, ప్రభాతవార్త - కలెక్టరేట్ :** అంగన్వాడీలకు కనీస వేతనాలు, పెన్షన్, పిఎఫ్, సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలని, ఇతర సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీల అఖిల భారత కోర్కెల దినం సందర్భంగా నగరంలోర్యాలీ, కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్య క్రమం నిర్వహించారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ అంగన్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడీలు విఆర్‌సి సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ కార్య క్రమానికి జిల్లాలోని అన్ని అంగన్వాడీ సెంటర్ల నుంచి భారీ స్థాయిలో హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్వాడి జిల్లా కమిటీ అధ్యక్షులు ఎస్‌కె రెహానా బేగం, కార్యదర్శి వై సుజాతమ్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి అయిన నేటికీ అంగన్వాడీలను కార్మికులుగా గుర్తించలేదన్నారు. గుజరాత్ హైకోర్టు అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వర్కర్కు రూ.24,800, హెల్పర్‌కి రూ.20,300లు ఇవ్వాలని తీర్పు ఇచ్చినా ప్రభుత్వం అమలు చేయ కపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదని, 42 రోజుల చారిత్రాత్మక సమ్మె సందర్భంగా 2024 జూలై నెలలో అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని ప్రకటించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం దానిని అమలు చెయ్యలేదన్నారు. రిటైర్డ్ అయిన అంగన్వాడీలకు గ్రాట్యూరీ చట్టం ప్రకారం అమలు చేస్తామని, నిధులు కేటాయించడం సంతోషకరం. అయితే సర్వీసులో ఉండి చనిపోయిన వారికి, మధ్యలో విధుల నుండి మానుకున్న వారికి కూడా గ్రాట్యూట్ అమలు చేయాలని కోరారు. కోవూరు ప్రాజెక్టుకు రాగానే ప్రాజెక్టులోని (320) అన్నీ సెంటర్ల వర్కర్లకు మూకుమ్మడిగా ఏకకాలంలో మెమోలు ఇచ్చి బెదిరింపులకు పాల్పడుతున్న ఇన్చార్జి సిడిపిఓ టి శారద పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎల్‌వి శేషమ్మ, కోశాధికారి ఏ మల్లమ్మ, ఏ. కామాక్షి, బి. ప్రభావతి, లక్ష్మీకాంతమ్మ, సుగుణమ్మ, పి రాధ, సిహెచ్ సునీత, పుష్పలత, వసుంధర, ప్రమీల, కే సుభాషిణి, హెల్పర్ ధనలక్ష్మి ,జయంతి, ఇందుకురు పేట స్వర్ణ, సిఐటియు జిల్లా అధ్యక్షులు టీవీవీ ప్రసాద్ జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు, కత్తి శ్రీనివాసులు, సూర్యనారాయణ, ఆటో నాయకులు మారు బోయిన రాజా, సురేషు, గడ్డం అంకయ్య, పంచాయతి శ్రీనివాసులు పి శ్రీనివాసులు, మున్సిపల్ రంగం నుండి చిన్నయ్య, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మస్తాన్ బి. కత్తి పద్మ, సుబ్బమ్మ, అల్లాడి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చౌర్యం, అదనపు లోడ్, ఆక్వా బకాయిల వసూళ్లపై జిల్లా స్థాయి సమీక్ష



**నెల్లూరు, జులై 10, ప్రభాతవార్త - వైద్యం :** నెల్లూరు విద్యుత్ భవన్‌లోని జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రం ఛాంబర్‌లో శుక్రవారం జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రం, కార్పొరేట్ కార్యాలయం సూపరింటెండింగ్ ఇంజనీర్ హేమలత సంయుక్తంగా జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న విద్యుత్ చౌర్యం కేసులకు సంబంధించిన బకాయిలను వేగవంతంగా వసూలు చేయాలని, అదనపు లోడ్ కేసులకు సంబంధించిన వసూళ్లను మరింత పెంచాలని అధికారులకు సూచించారు. అలాగే, జేఎండీ (విజిలెన్స్) ఆదేశాల మేరకు జిల్లాలో పేరుకుపోయిన ఆక్వా విద్యుత్ బకాయిలను ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన వసూలు చేయాలని, ఇందుకోసం క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలు చేపట్టి నిర్ణీత లక్ష్యాలను సాధించాలని అధికారులను ఆదేశించారు. వసూళ్ల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, పెండింగ్ కేసులను ప్రాధాన్యతతో పరిష్కరించి శాఖ ఆదాయాన్ని పెంచేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధాకర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి, అకౌంట్స్ ఆఫీసర్ విజిత, జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, రెవెన్యూ అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## వెంగమాంబ బ్రహ్మోత్సవాల ఆదాయం 50.33 లక్షలు



**దుత్తలూరు జులై 10 ప్రభాతవార్త :** జిల్లాలో ప్రసిద్ద చెందిన నర్రవాడ వెంగమాంబ పేరంటాలు ఆలయ హుండిలను శుక్రవారం దేవస్థానం ఆవరణంలో లెక్కించారు. హుండిలో భక్తులు సమర్పించిన నగదు కానుకలను లెక్కించగా 31,46,840 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. దర్శన టికెట్లు,ప్రసాదాల విక్రయం ద్వారా 18,86,930 ఆదాయం వచ్చింది. బ్రహ్మోత్సవాలకు మొత్తం 50,33,770 ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో ఆళ్ళ శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత ఏడాది కంటే 12,71,100 అధిక ఆదాయం వచ్చిందని ఆలయ ఇవో తెలిపారు. ఈకార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇనస్పెక్టర్లు సిహెచ్ శ్రీనివాసులు, నాగమల్లేశ్వరరావు, సిఎఫ్ఓ జె.శ్రీనివాసరావు, ఆలయ ప్రధాన వ్యవస్థాపక ధర్మకర్త వేమూరు ముసలయ్య, వ్యవస్థాపక ధర్మకర్త పచ్చవ వెంగయ్య, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక హెల్ప్ డెస్కేద్వారా ఓటర్లను సరి చూసుకోండి



**సీతారామపురం జులై 10ప్రభాతవార్త :** సీతారామ పురం మండల కేంద్రంలోని 6,7,8,9 పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్ల సౌకర్యార్థం ఎంపిడిఓ కార్యాలయంలో రేపటి నుండి ప్రత్యేక హెల్ప్ డిస్కె ఏర్పాటు చేస్తున్నట్లు తహసిల్దారు షేక్ ఫజిహా తెలిపారు.ఈ హెల్ప్ డెస్క్ ద్వారా ఎస్ఐఆర్ ఓటర్ జాబి తాలో పేరు పరిశీలించడం వివరాల ,చిరునామా మార్పు,డిజిటలైజేషన్ ఇతర ఎన్నికలకు సంబందించిన ఫారలు స్వీకరించడం వంటి సేవలను అందిస్తున్నామని అన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను సరిచూసుకోవాలని సూచించారు.

## రూరల్ విద్యుత్ రెవెన్యూ కార్యాలయం, కలెక్షన్ కౌంటర్ నూతన ప్రాంగణానికి మార్పు

**- రూరల్ ఏఈ ఎల్. ప్రసాద్**



**నెల్లూరు, జూలై 10, ప్రభాతవార్త - వైద్యం :** నెల్లూరు రూరల్ మండల పరిధిలోని నారాయణరెడ్డిపేట, బుజబుజ నెల్లూరు, కావేరి నగర్ విద్యుత్ సెక్షన్ల పరిధిలోని ప్రస్తుతం కోటమిట్టలో కొనసాగుతున్న నెల్లూరు రూరల్ విద్యుత్ రెవెన్యూ కార్యాలయం, విద్యుత్ బిల్లుల కలెక్షన్ కౌంటర్లను దర్గామిట్టలోని రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయానికి ఎదురుగా ఉన్న విద్యుత్ భవన్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ రెవెన్యూ కార్యాలయానికి మార్చారని రూరల్ ఏఈ ప్రసాద్ తెలిపారు. అందువల్ల, పై సెక్షన్ల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు ఇకపై విద్యుత్ బిల్లుల చెల్లింపులు, రెవెన్యూ సంబంధిత సేవలు, ఇతర కార్యాలయ అవసరాల కోసం విద్యుత్ భవన్, దర్గామిట్టలోని నూతన రెవెన్యూ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. వినియోగదారులు ఈ మార్పును గమనించి, సంబంధిత సేవలను నూతన కార్యాలయంలోనే పొందవలసిందిగా విజ్ఞప్తి చేసారు.

## ఇంటి నుంచే కరెంట్ బిల్లు చెల్లించండి



**నెల్లూరు, జూలై 10, ప్రభాతవార్త - వైద్యం :** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ లోతేటి శివశంకర్ ఐఏఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో పెద్ద ఎత్తున డిజిటల్ పేమెంట్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కే. రాఘవేంద్రం తెలిపారు. జిల్లాలోని రెవెన్యూ సిబ్బంది వినియోగదారులకు డిజిటల్ చెల్లింపులపై ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు. వినియోగదారులు ఇంటి నుంచే ఎంతో సులభంగా విద్యుత్ బిల్లులు చెల్లించుకునే విధంగా ఏపిఎస్‌పిడిసిఎల్ పలు ఆన్‌లైన్ సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. వినియోగదారులు ఏపిఎస్‌పిడిసిఎల్ పై క్లిక్ చేసి తమ 13 అంకెల సర్వీస్ నెంబర్ నమోదు చేయాలి. అనంతరం క్యాప్చా ఎంటర్ చేస్తే బిల్లు వివరాలు కనిపిస్తాయి. తర్వాత బిల్ డెస్క్ పై క్లిక్ చేస్తే వివిధ చెల్లింపు విధానాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. క్రెడిట్, డెబిట్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, వాలెట్, క్యాస్ కార్డ్స్, క్యూఆర్ కోడ్, యుపిఐ వంటి విధానాల ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చన్నారు. ముఖ్యంగా యుపిఐ ద్వారా ఫోన్‌పే, గూగుల్ పే వంటి యాప్‌లతో సులభంగా చెల్లింపులు చేయవచ్చని వివరించారు. అలాగే కరెంట్ బిల్లు దిగువ భాగంలో ముద్రించిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి కూడా వెంటనే బిల్లు చెల్లించవచ్చన్నారు. డిజిటల్ పేమెంట్స్ ద్వారా క్యూ లైన్లలో నిలబడాల్సిన అవసరం లేకుండా ఇంటి నుంచే బిల్లులు చెల్లించుకోవచ్చని తెలిపారు. దీనివల్ల వినియోగదారుల విలువైన సమయం ఆదా కావడంతో పాటు రవాణా ఖర్చులు, నగదు సేకరణ ఇబ్బందులు మరియు ఇతర అదనపు వ్యయాలు తగ్గుతాయని పేర్కొన్నారు. అలాగే బిల్లు జారీ చేసిన తేదీ నుండి 14 రోజులలోపు బిల్లు చెల్లించకపోతే లేట్ పేమెంట్ చార్జ్ విధించబడతాయని తెలిపారు. నెలరోజులు దాటితే లేట్ పేమెంట్ చార్జ్‌తో పాటు రూ.100 ఆర్‌సీ ఫీజు కూడా విధించబడుతుందని హెచ్చరించారు. అందువల్ల వినియోగదారులు అదనపు చార్జీలు పడకుండా ఉండేందుకు డిజిటల్ పేమెంట్స్‌ను వినియోగించి సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించాలని జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కోరారు.

## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ కీలక నేత అక్కెం బుజ్జిరెడ్డి



**నెల్లూరు, జూలై 10, ప్రభాతవార్త - వైద్యం :** సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమక్షంలో కీలక వైసీపీ నేత వైసీపీ కీలక నేత అక్కెం బుజ్జిరెడ్డి పొదలకూరు మండలంలోని బిరదవోలు పం చాయతీలో వున్న 100 కుటుంబాలతో కలిసి తెలుగు దేశం పార్టీలో చేరారు. వారికి సంఘీభావంగా మరో 250 కుటుంబాలు నెల్లూరు వేదాయపాళెం టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చేరారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డివైసీపీ నేత బుజ్జిరెడ్డితో పాటు ఆయన అనుచరులకు ఆత్మీయ ఆహ్వానం పలికారు. టీడీపీలో చేరిన వైసీపీ నేతలు అక్కెం రాకేష్ రెడ్డి, చేవూరు వెంకట కష్ణయ్య, గండవరపు పెంచలయ్య, కైతేపల్లి మస్తానయ్య, బడుగు కృష్ణయ్య, శేషం అంకయ్య, కైతేపల్లి మీరయ్య, రావుల అంకయ్య, గుమ్మళ్ల పెంచలయ్య తదితరులు వున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి మాట్లాడుతూ 2019కి ముందు టీడీపీలో కీలకంగా ఉన్న బుజ్జిరెడ్డి వైసీపీలో చేరారని,తిరిగి సొంత గూటికి చేరుకోవడం సంతోషంగా ఉందన్నారు. 2014కి ముందు పొదలకూరు మండల పరిస్థితి చాలా దారుణంగా వుండేదాని, దశాబ్దాల తరబడి సమస్యలు పేరుకుపోయాయన్నారు. రాజకీయంగా ఈ ప్రాంతాన్ని ఉపయోగించుకున్నారు కానీ అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని విచారం వ్యక్తం చేశారు.తాను ఎమ్మెల్సీ అయ్యాక కండలేరు ఎడమ కాలువకు ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేయించామన్నారు. నేడు కండలేరులో నీటిమట్టం 30 అడుగులకు చేరినా లిఫ్ట్ ద్వారా సాగునీరు అందించగలుగుతున్నామని, రాజకీయాలకు అతీతంగా రైతులందరూ తోటలు కాపాడుకుంటున్నారన్నారు. దక్షిణ కాలువపై సైఫన్ నిర్మించి సోమశిల జలాలను పొదలకూరు మండలానికి తీసుకొచ్చామని తెలిపారు. సోమశిల దక్షిణ కాలువ పెండింగ్ పనులను పూర్తి చేసి మిగిలిన మూడు గ్రామాలకు కూడా నీరు అందించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని, నిమ్మకాయల మార్కెట్‌లో రోడ్లు నిర్మించి వసతులు కల్పించడంతో పాటు కొత్త కొట్లు కట్టించామన్నారు. 2019కి ముందే సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని అన్ని వసతులతో నిర్మించగా, ఇప్పుడు అధికారంలోకి రాగానే డయాలసిస్ యూనిట్ ఏర్పాటు చేయించామని,ఏడు మండలాల ప్రజలు వినియోగించుకుంటున్న డయాలసిస్ సెంటర్ కోసం ప్రత్యేక భవనం నిర్మించే ప్రయత్నంలో ఉన్నామని స్పష్టం చేశారు. 30 పంచాయతీల ప్రజలకు మినరల్ వాటర్ అందించేందుకు చిట్టేపల్లి తిప్పపై ఏర్పాటు చేయించానని,వైసీపీ అధికారంలోకి రాగానే ఆ ప్లాంటును మూతేసి శిథిలావస్థకు చేర్చారన్నారు. అదానీ కృష్ణపట్నం పోర్టు సహకారంతో మినరల్ వాటర్ ప్లాంటును పునరుద్ధరించే ప్రయత్నంలో ఉన్నామని పేర్కొన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు గతంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ను కూడా మూసేశారని, ఇటీవల ముత్తుకూరులో పునఃప్రారంభించామని తెలిపారు.పొదలకూరులోనూ పునరుద్ధరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాకాణి రమణారెడ్డి పేరుతో ఏర్పాటు చేసిన స్టేడియంను కూడా అభివృద్ధి చేయబోతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రతి ఎన్నికల్లో కాకాణికే మెజార్టీ ఇస్తున్న పొదలకూరు మండల ప్రజలు అభివృద్ధి ఎవరి హయాంలో జరిగిందో ఆలోచించుకోవాలన్నారు.ఒకసారి జెడ్పీ చైర్మన్, రెండు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా ఆయన ఏం చేశాడని ప్రశ్నించారు. ప్రజలకు మంచి చేయకపోయినా అరాచకాలు, కక్షసాధింపులకు మాత్రం కొదవలేదని,పేదల పొలాల రికార్డులు మార్చేశారని ఆరోపించారు. ప్రభుత్వ భూములను బినామీ పేర్లతో ఎక్కించుకున్నాని ఎద్దేవా చేశారు.తాను ఎన్నికల్లో ఓడినా, గెలిచినా ప్రజలకు మంచి చేయడం లక్ష్యంగా ముందుకెళ్లామన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో అయినా పొదలకూరు మండల ప్రజలు అభివృద్ధికి అండగా నిలవాలని కోరారు.

## తొగటపాలెంలో వైద్య సేవలు

**- షుగర్, బీపీ పరీక్షలు ఉచితంగా మందుల పంపిణీ**



**వింజమూరు, జూలై 10, ప్రభాతవార్త:** వింజమూరు మండలం బుక్కాపురం పంచాయతీ పరిధిలోని చంద్రపడియ గ్రామ పరిధిలోని తొగట పాలెంలో 104 వాహనం ద్వారా ప్రభుత్వ వైద్య సేవలు అందించారు. చాకలకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డా. మురళీధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరంలో గ్రామస్తులకు వైద్య పరీక్షలునిర్వహించిఉచితంగా మందులు పంపిణీ చేశారు.వైద్య అధికారి మురళీధర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని రోగులకు సత్వర వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రత్యేకంగా షుగర్, బీపీ, ఇతర దీర్ఘకాలిక వ్యాధులకు ప్రాథమిక పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స, సలహాలు అందిస్తున్నట్లు తెలిపారు. 104 వాహనం ద్వారా దూర ప్రాంతాల ప్రజలకు సైతం వైద్య సేవలు చేరువ చేస్తున్నామని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొని రోగులకు అవగాహన కల్పించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

## కంటైనర్ లోపల ఉరి వేసుకొని వ్యక్తి మృతి



**దగదర్తి, జులై 10, ప్రభాతవార్త :** దగదర్తి 16 నెంబర్ జాతీయ రహదారి సున్నబట్టి సమీపంలోని కార్ కంటైనర్ ట్రాలీలో ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చెన్నై నుండి రాయపూర్ కార్ల లోడ్‌తో వెళ్తున్న కంటైనర్ నాలుగు రోజుల క్రితం ప్రమాదానికి గురైంది. సదరు వాహనంలో డ్రైవర్‌తో పాటుగా ప్రయాణిస్తున్న ఉదిష్టర్ తండ్రి బచ్చన్ వయసు సుమారు 25 నుంచి 30 సంవత్సరాలు కలిగి నాలుగు రోజుల క్రితం ఉరివేసుకుని ఉండడంతో మృతదేహం భాగా ఉబ్బిపోయి ఉన్నట్లు దగదర్తి పోలీసు తెలిపారు. మృతుని పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని ఈ విషయమై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేంద్ర తెలిపారు.

## సహారా ఎడ్యుకేషనల్ సహకారంతో విద్యారులకు విద్యాసామాగ్రి పంపిణీ




**బుచ్చి జూలై 10 ప్రభాతవార్త :** సహారా ఎడ్యుకేషనల్ రూరల్ డవలప్‌మెంట్ సొసైటి వారి ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డిపాళెంలోని ఎంపిపియు పిఎస్ ఉర్దూ బాలికల పాఠశాల చదువుతున్న ఒకటో తరగతి నుండి 5 వరకు చదువుకున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి ప్లేట్లు పలకలు,నోట్ బుక్స్ పెన్నులు, పెన్సిల్స్ పంపిణి కార్యక్రమం జరిగినది. ముఖ్య అతిధిగా మండల విద్యాశాఖ ఎంవి రత్నం పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతు ప్రభుత్వం పాఠశాలలో చదువుతున్నది పేద విద్యార్థులు కాబట్టి వాళ్ళకి విద్యాసామాగ్రి పంపిణి చేస్తు మరియు వారికి మధ్యహ్న బోజనానికి ప్లేట్లు పంపిణి చేయడం చాలా మంచి కార్యక్రమంలో అన్నారు. మీరందరు బాగా చదువుకోవాలి ప్రతి రోజు బడికి రావాలని అన్నారు. సొసైటీ అద్యక్షుడు యస్దాని బాషా మాట్లాడుతు మనమంతా పేదవాళ్ళం కాబట్టి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నాం. కాబట్టి మీరందరు బాగా చదువుకొని ఉద్యోగస్తులు కావాలని ఆయన కాంక్షించారు. చదువు చెప్పిన గురువులకు మంచి పేరు తేవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాద్యాయులు రవిశంకర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిశంకర్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నలంద సిబిఎస్ఈ స్కూల్లో ఘనంగా రెడ్‌కలర్ డే వేడుకలు



**కావలి, జులై 10 ప్రభాతవార్త :** చిన్నారుల్లో రంగుల పట్ల అవగాహన, సృజనాత్మకత,ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే లక్ష్యంతో నలంద సిబిఎస్ఈ స్కూల్ ప్రీప్రైమరీ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం రెడ్‌కలర్‌డే వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఎరుపు రంగు దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎరుపు రంగుకు చెందిన వస్తువులు, పండ్లు, కూరగాయాలు, బొమ్మలు, పూలను ప్రదర్శిస్తూ అకట్టుకొన్నారు. విద్యార్థులు వివిధ రకాల పాటలు, ప్రసంగాలు, రైమ్స్ ద్వారా ప్రతిభను చాటుకొన్నారు.తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారుల ప్రదర్శనలను తిలకించారు. పిల్లల ఉత్సాహం, ఉపాధ్యాయుల సృజనాత్మక నిర్వహనను అభినందించారు. ప్రకృతిలోని రంగులపై ఉపాధ్యాయులు ఆసకర్తికరంగా వివరించారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులలో సృజనాత్మకత కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే మరిని వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. ఈకార్యక్రమంల అనంతరం విద్యార్థులకు అభినందనలు తెలిపి జ్ఞాఫికలు అందజేశారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**– ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి వెంకట రెడ్డి అధికారులకు దిశానిర్దేశం**



**వింజమూరు, జూలై 10, ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి వెంకట రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం వింజమూరు పట్టణంలోని పలు పోలింగ్ స్టేషన్లో బిఎల్‌వోల పనితీరు పై స్థానిక తాసిల్దార్, ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవోతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. నిర్లక్ష్యంగా ఉన్న బిఎల్వోల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు. అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడా నిర్లక్ష్యానికి తావు లేకుండా నిబంధనల ప్రకారం ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 80 శాతం పూర్తి చేశారని అలాగే వింజమూరు మండలంలో 76.78 శాతం మాత్రమే పూర్తి చేసి ఉన్నారని మరో ఐదు రోజుల్లోపు 100 శాతం పూర్తి చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గంలో మొత్తం 2,42,43 మంది ఓటర్లు ఉండగా 1,93,852 ఓట్లను డిజిటల్ చేశారని డబల్ ఎంట్రీ డెత్ షిఫ్టేడ్ కేటగిరీలో 6000 మంది ఓటర్లు ఉన్నట్లు గుర్తించామన్నారు. నియోజకవర్గంలో కొండాపురం ఉదయగిరి వింజమూరు మండలాలు వెనకబడి ఉన్నాయని ఆయా మండలాల అధికారులు ప్రత్యేక శ్రద్ధతో ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. శని ఆదివారాలు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రతి పోలింగ్ స్టేషన్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అధికారులు సూచించారు మిగిలిన రెండు రోజుల్లో మొదటి స్థానానికి చేరుకోవాలని లక్ష్యంగా అధికారులు పెట్టుకోవాలన్నారు. ఎమ్మార్వో స్వర్ణ, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ ఎంపీటీవో రామారావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ షకీలా, బిఎల్‌వో సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## మంచి విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

**కావలి, జులై 10 ప్రభాతవార్త :**చక్కగా చదువుకొని మంచి విద్యను అభ్యసించడంతో ఉజ్వలమైన భవిష్యత్తును పొందవచ్చుని రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు. స్థానిక ఎస్‌డబ్ల్యు బాలికల హస్టల్ నందు శుక్రవారం ఏర్పాటు చేసిన టెన్త్‌లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులకు అభినందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ బెజవాడ రవికుమార్ పాల్గొని మాట్లాడారు. గత విద్యాసంవత్సరానికి ఎస్‌డబ్ల్యు బాలికల హస్టల్‌ను రెండ్‌క్రాస్ వారు దత్తత తీసుకొని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడమే కాక ప్రత్యేకంగా విద్యాభివృద్ధి కోసం డాక్టర్ కనమర్లపూడి కోటీశ్వరావు దాతృత్వంలో హాసటల్ ట్యూషన్ సెంటర్‌ను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. గత ఏడాది పదవ తరగతిలో మంచిమార్కులు సాధించటమే కాక వందశాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. డాక్టర్ నళిని పద్మ మాట్లాడుతూ విద్యార్థినులను, వార్డెన్ మేడమ్స్‌నూ ట్యూషన్ టీచర్లను కూడా అభినందించారు. 500మార్కులకు పైన సాధించిన సాయిదిలీష, అస్మిత, తమాజ, శివ మాదురి, వెంకటశ్రావ్యాలను శాలువాలతో సత్కరించి మెమొంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. వార్డెన్ సునీతను అభినందించి సత్కరించారు. ఈకార్యక్రమంలో రెడ్‌క్రాస్ వైస్‌చైర్మెన్ హరినారాయరెడ్డి, సాంఘీక సంక్షేమాధికారులు వెంకట్రావు, రెడ్‌క్రాస్ హాస్టల్ కమిటీ కన్వీనర్ స్వర్ణలత, సభ్యులు రజని, రెడ్‌క్రాస్ బోర్డు మెంబర్ శ్రీవాణి, వార్డెన్స్ ప్రసూనా, సునీత, మంజులు, ట్యూషన్ టీచర్స్ శిరీష, బిందు, లలిత, విద్యార్థులుపాల్గొన్నారు.

## శ్రీ మానస దేవి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**వింజమూరు, (వరికుంటపాడు), జూలై 10, ప్రభాతవార్త:** భక్తుల పాలిట కొంగు బంగారంగా శ్రీ మానసా దేవి అమ్మవారు కాపు కాస్తూ ప్రజలను వెన్నంటి ఉండని ఇక్కడి ప్రాంత ప్రజల నమ్మకం. వరికుంటపాడు మండల పరిధిలోని తూర్పు రొంపి దొడ్ల గ్రామంలో వెలసి ఉన్నటువంటి శ్రీ మానసా దేవి అమ్మవారి ఆలయంలో 12వ వార్షికోత్సవం సందర్భంగా మూడవరోజు ఉదయం నుంచి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మండపారాధనలు, సర్వతోభద్ర ఆరాధనలు, 108 కలశాలతో పవిత్ర జల ఆవాహన, యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ఠ, గణపతి, మానసా దేవి, సౌర హోమాలు నిర్వహించారు. సాయంత్రం పంచసూక్త హోమాలు, పాయసచిత్త హోమాలు, చతుర్వేద హోమాలు, రుద్ర హోమాలు, వాస్తు హోమాలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసినటువంటి భక్తులందరికీ ఆలయ అర్చకులు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ ఉత్సవాలలో భాగంగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, టిడిపి మండల కన్వీనర్ చండ్ర మధుసూదన్ రావు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శాసన సభ్యులకు ఆలయ కమిటీ సభ్యులు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సకాలంలో వర్షాలు పడాలని రైతులు పాడి పంటలతో తులతూగాలని అమ్మవారిని వేడుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను, చండ్ర మధుసూదన్ రావును, జడ్పీటీసి రావెళ్ల నాగేంద్రం, సొసైటీ అధ్యక్షులు గుర్రం గోపిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ ఉత్సవాలు చల్లా వంశస్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఆలయానికి విచ్చేసుటువంటి భక్తులందరికీ ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆలయాన్ని పలు రకాల పుష్పాలతోనూ విద్యుత్ దీపాలతోనూ సుందరంగా అలంక రించారు.

## నేడు కావలి గ్రామీణ పరిధిలో విద్యుత్ అంతరాయం

**కావలి, జూలై10ప్రభాతవార్త:**కావలి గ్రామీణ పరిధిలో నేడు రెండవ శనివారం అయినందున 33/11కెవి, సబ స్టేషన్‌లో రూరల్ మండలంలోని మద్దూరుపాడు చెన్నయపాలెం,తుమ్మలపెంట,ముసునూరు1, ముసు నూరు 2లో మరమ్మత్తులు కారణంగా ఉదయం 8.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ అధికారి చేజర్ల శ్రీనివాసులురెడ్డి శుక్రవారం తెలిపారు. విద్యుత్ వినియోగదారులు అందరూ 11న శనివారం జరిగే విద్యుత్ అంతరాయంకు సహకరించ చాలని కోరారు.

## సర్‌కు సహకరిద్దాం..ఓటును కాపాడుకుందాం

**కోట, జూలై 10 ప్రభాతవార్త :** ఓటు వజ్రాయుధం లాంటిది. స్వచ్ఛమైన ప్రజాస్వామ్య పరిరక్షణకు పాశుపతాస్త్రంలా పనిచేస్తున్నదనడంలో అతిశయోక్తి కాదు. ఇంతటి కీలకమైన ఓటు హక్కు ఉండాలంటే తప్పనిసరిగా ఎన్యూమరేషన్ పత్రాన్ని ప్రమేకించాల్సి ఉన్నది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని కోట మండలంలో అధికార యంత్రాంగం ఉధృతంగా కొనసాగిస్తోంది. గత నెల 15వ తేదీ నుంచి ఈ సర్వేని అధికారులు పూర్తిగా నిమగ్నమయ్యారు. సర్ కార్యక్రమానికి ఇంకా కేవలం నాలుగురోజులే ఉంది. ఈ నెల 14తో ముగియనుంది. ఈలోపు ఈఫ్ పత్రాన్ని ఇవ్వడం ఓటర్ల బాధ్యత. బిఎల్ఓలు ఇంటింటా సందర్శనకు వచ్చి ఈఎఫ్ పత్రాలను పంపిణీ చేశారు. వాటిని నిర్దేశిత వివరాలను భర్తీ చేసి సత్వరమే వీటిని తిరిగి వచ్చేసేది ఓటు హక్కు నిలబడుతుంది. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ 24 ఏళ్ల తర్వాత ఇప్పుడు మళ్లీ చేస్తున్నారు. 2002 జనవరి 1 నాటికి ఉన్న ఓటరు జాబితాను ప్రాతిపదికగా తీసుకుని ప్రస్తుత ఓటరు జాబితాను పరిశీలిస్తున్నారు. గుర్తుంచుకొండి.. ఈ తేదీలు బిఎల్ఓలు ఇంటింటికి సర్వే చివరి తేదీ ఈ నెల 14. ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ ఈ నెల 21, అభ్యంతరాలు, ఫిర్యాదులు స్వీకరణ ఆగస్టు 20 నుంచి 26వ తేదీ వరకు, నోటీసులు, విచారణ అభ్యంతరాలు, పరిష్కారం సెప్టెంబర్ 18న, తుది ఓటరు జాబితా ప్రచురణ సెప్టెంబర్ 22న.

## రిజనల్ డిప్యూటీ డైరెక్టర్ తనిఖీ



**కోట,జులై 10 ప్రభాతవార్త :** కోట మండలంలోని చిట్టేడు, విద్యానగర్‌లోని ఉన్న హోంయో వైద్యశాలలను శుక్రవారం రిజనల్ డిప్యూటీ డైరెక్టర్, శేఖర్‌రాజు తనిఖీ చేశారు. ఆయా రెండు ప్రాంతాల్లో నూతన భవనాలను నిర్మించేందుకు ప్రతిపాధనాలు పంపుతామని చెప్పారు. ఇటీవల ఆయా ఆసుపత్రులకు కొత్తగా మందులను ప్రభుత్వం సరఫరా చేసింది. ఆముందులకు సబందించిన రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఇషాద్, సురేష్‌లు ఉన్నారు.

## ఆర్టీసి ఉద్యోగులు తరచుగా పరీక్షలు చేయించుకోవాలి



**కావలి, జులై 10 ప్రభాతవార్త :** ఆర్టీసి ఉద్యోగులు తరచూ వైద్యపరీక్షలు చేయించుకొని తమ ప్రాణాలను కాపాడుకోవాలని డిఎస్‌పి వివి.రమణకుమార్ పేర్కొన్నారు. ఆర్టీసి నెల్లూరు జోనల్ చైర్మెన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి జన్మదినాన్ని పురష్కరించుకొని డిపో గ్యారేజ్ రోటరీక్లబ్, రెడ్‌క్రాస్ సహకారంతో కిమ్స్ సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి, ప్రభుత్వ ఏరియా వైద్యశాల ఆయూష్ శాఖల వైద్య బృందాలు శుక్రవారం వైద్యశిబిరాన్ని నిర్వహించి సిబ్బంది ఒప్పదం పారిశుద్ధ్య సిబ్బంది వారి కుటుంబసభ్యులు పాల్గొని వైద్యపరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అబ్దుల్‌రషీద్ ముఖ్య అతిధిగా పాల్గొని శిబిరాన్ని సందర్శించారు. అనంతరం డిపో మేనేజర్ ఆదినారాయణ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి సురేష్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. ఈ సందర్భంగా సురేష్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసి కార్మికులు, ఉద్యోగులు సమయభావం కారణంగా సకాలంలో ఆహారం, విశ్రాంతి తీసుకోవడం లేదని దీంతో అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. అన్ని ఆర్టీసి డిపోల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేశామని వాటిని వినియోగించుకోవాలని తెలిపారు.డిపో మేనేజర్ ఆదినారాయణ, ఎం.కల్పన,రోటరీ జిల్లా గవర్నర్ డాకటర్ కె.మాధవరెడ్డి, రోటరీక్లబ్ అధ్యక్షులు సురేష్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, చైర్మెన్, డి.రవిప్రకాష్‌లు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్, సిఐని సత్కరించిన టిడిపి నేతలు




**కావలి, జులై 10 ప్రభాతవార్త :** నూతనంగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వై.రంగనాథ గౌడ్‌లను శుక్రవారం పట్టణ టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, 10వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్, 2వ క్లస్టర్ కోకన్వీనర్ టిడిపి నాయకులు ఆత్మకూరి నాగరాజు తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయలో సీటు సాధించిన మన్విత సాయి

**– శ్రీ సుబ్రహ్మణ్య సైనిక్ అకాడమీ విద్యార్థినికి ఘన సత్కారం**




**వింజమూరు, జూలై 10, ప్రభాతవార్త:** జవహర్ నవోదయ విద్యాలయం మూడో విడత కౌన్సెలింగ్‌లో వింజమూరుకు చెందిన శ్రీ సుబ్రహ్మణ్య నవోదయ సైనిక్ అకాడమీ విద్యార్థి సి.హెచ్. మన్విత సాయి సీటు సాధించింది. ఈ మేరకు సంస్థ డైరెక్టర్ సురేంద్ర రాజు శుక్రవారం తెలియజేశారు. సీటు సాధించిన మన్విత సాయిని అకాడమీలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సురేంద్ర రాజు మాట్లాడుతూ తమ సంస్థ ఆరంభం నుండే ఉత్తమ ఫలితాలు సాధిస్తోందని, అదే స్ఫూర్తితో ముందు ముందు కూడా ముందుకు సాగుతామని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను పట్టణ, కార్పొరేట్ సంస్థలకు దీటుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతోనే శ్రీ సుబ్రహ్మణ్య విద్యా సంస్థను ఏర్పాటు చేశామన్నారు. నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడంలో సుబ్రహ్మణ్యం సైనిక్ అకాడమీ అగ్రగామి విద్యాసంస్థగా నిలుస్తోందని పేర్కొన్నారు. మన్విత సాయి సాధించిన విజయం పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## మహిళల భద్రతపై విద్యార్థినిలకు అవగాహన



**అనుమసముద్రంపేట, జులై10,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఏఎస్‌పేటలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయం(కెజిబివి)లో ఏఎస్‌పేట పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళల భద్రత పై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ షేక్ జిలానీ మాట్లాడుతూ విద్యార్థినిలకు లైంగిక వేధింపులు, గుడ్‌టచ్-బ్యాడ్‌టచ్, బాలికల భద్రత, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ నేరాల నివారణ, శక్తి టీమ్స్ అందిస్తున్న సేవలు, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను ఎలా సంప్రదించాలనే అంశాలపై వివరించారు. ఎలాంటి వేధిం పులు, బెదిరింపులు,అనుమానాస్పద సంఘటనలు ఎదురైనా భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో 112 అత్యవసర సేవలు, 1091 మహిళల హెల్ప్‌లైన్ ను వినియోగించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కెజిబివి ప్రిన్స్‌పాల్ శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు, శక్తిటీమ్ సభ్యులు, ఎన్‌జిఒ ప్రతినిధులు, పోలీసు సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## 11,12 తేదీల్లో సర్ స్పెషల్ క్యాంపెయిన్ తహిసీల్దార్ కె.జయజయరావు



**కోట,జులై 10 ప్రభాతవార్త :** ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ ప్రక్రియను వేగవంతం చేయాలని కోట మండల తహిసీల్దార్,కె.జయజయరావు బిఎల్‌ఓలను ఆదేశించారు. శుక్రవారం గూడలి,విద్యానగర్, కోట, కొత్తపాళెం, చిట్టేడు, కేశవరం, మద్దాలి, కర్లపూడి, కొత్తపట్నం, అల్లంపాడు, తిన్నేలపూడి, వెంకన్నపాళెం,జరుగుమల్లి తదితర గ్రామాల్లో జరుగుతున్న సర్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం నాటికి 80 శాతంపైగానే డిజిటలైజషన్ అయిందన్నారు.మరో నాలుగు రోజుల సమయం ఉన్నందన ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగంగా చేయాలని సూచించారు.రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశాల మేరకు 11,12 తేదీల్లో (శని, ఆదివారాలు)స్పెషల్ క్యాంపెయిన్ డేస్ ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయా శిబిరాల్లో ఓటర్లు తమ ఫారాలను తీసుకొచ్చి అధికారుల వద్ద ఇవ్వాల్సి ఉందన్నారు.ఆయన వెంట ఎంపిడివో ఆర్.దీలిప్ కుమార్ ఉన్నారు.

## ఉన్నది గడువు కొన్ని రోజులే

**– మరింత వేగవంతం కావాలి**



**కోవూరు, జూలై 10 ప్రభాతవార్త :** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎస్ఐఆర్ ప్రక్రియకు ఉన్నది గడువు కొంతే అని ప్రతి బీఎల్‌వో వారికి ఇచ్చిన లక్ష్యాలను నూరుశాతం పూర్తి చేసేలా దృష్టి పెట్టాలని డిప్యూటీ సీఈవో బ్రహ్మయ్య అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను శుక్రవారం ఆయన ఆకస్మికంగా పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన ఆ ప్రాంతంలో బీఎల్‌వోలు చేస్తున్న ప్రక్రియను నిశిత పరిశీలన చేపట్టి పలు సూచనలు చేశారు. ఇప్పటికే 75 శాతం ప్రక్రియ పూర్తయిందని, మిగిలినది కూడా మరింత వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, సీడీపీవో టి. శారద, పంచాయతీ కార్యదర్శి సలీమ్, బీఎల్‌వోలు ఉన్నారు.

## వైసీపీ సీనియర్ నేతను పరామర్శించిన మాజీ మంత్రి



**కోవూరు, జూలై 10 ప్రభాతవార్త :** వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మందా రవి ఇటీవల కాలికి శస్త్ర చికిత్స చేయించుకుని నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ మేరకు మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి శుక్రవారం రవి గృహానికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. అదేవిధంగా వైసీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు న్యాయవాది బి. చెంచురెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స చేయించుకుని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయనను కూడా పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాధాకృష్ణారెడ్డి, వైసీపీ రైతు విభాగం అధ్యక్షుడు నరసింహులురెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లికార్జునరెడ్డి, యాక్టివ్ కార్యదర్శి సుబ్బారెడ్డి, మండల అధ్యక్షుడు అనూప్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, శ్యామాచార్యులు తదితరులు ఉన్నారు.

## అనంతవరం గ్రామంలో రైతులకు పూర్వాభ్యాస శిక్షణ



**దగదర్తి, జులై 10, ప్రభాతవార్త :** వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో దగదర్తి మండలం అనంతవరం గ్రామంలో రైతులకు పూర్వాభ్యాస శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ జీఎల్ఎం శివజ్యోతి ముఖ్య అతిధిగా హాజరు కాగా, కావలి సహాయ వ్యవసాయ సంచాలకులు సీహెచ్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జీఎల్ఎం శివజ్యోతి మాట్లాడుతూ వాతావరణ మార్పులు, అనిశ్చిత వర్షపాతం వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులను అవలంభించాలని సూచించారు. నేల ఆరోగ్య పరిరక్షణ, పంటల వైవిధ్యీకరణ, వాతారవణ ఆధారిత వ్యవసాయ ప్రణాళిక, ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను క్షేత్రస్థాయిలో అమలు చేయడం ద్వారా స్థిరమైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. రైతులు వ్యవసాయశాఖ, కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న సాంకేతిక సలహాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కావలి సహాయ వ్యవసాయ సంచాలకులు సీహెచ్ నాగరాజు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ వ్యవసాయ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్ కే.కిరణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వరి, వేరు శనగ పంటలలో భూసార పరీక్షల ఆధారంగా సమతుల్య ఎరువుల వినియోగం, పచ్చిరొట్ట ఎరువులు, సేంద్రియ ఎరువులు, జీవన ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా నేల సారాన్ని మెరుగుపరచవచ్చని వివరించారు. విత్తన, పోషక యాజమాన్య, సమగ్ర చీడపీడల, తెగుళ్ల యాజమాన్య పద్ధతులు, తేమ సంరక్షణ, సూక్ష్మ పోషకాల వినియోగం, నీటి పొదుపు సాగు పద్ధతుల గురించి వివరించారు. దగదర్తి వ్యవసాయాధికారి ఎస్.రామమోహన్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ క్షేత్రస్థాయిలో అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని, పంటల భీమా, ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక, వాతావరణ ఆధారిత, వ్యవసాయ సూచనలను పాటించాలని కోరారు. ఈ సందర్భంగా రైతులు వరి, వేరుశనగ సాగు, పోషక యాజమాన్యం, చీడపీడలు, తెగుళ్ల నివారణకు సంబంధించిన పలు సందేహాలను శాస్త్రవేత్తలు, అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు. ఎమోహన్, కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు సేద్య విభాగం శాస్త్రవేత్త డాక్టర్ కే.కిరణ్ కుమార్‌రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## 17న తల్లుల ఖాతాల్లో తల్లికి వందనం

**కోట, జూలై 10 ప్రభాతవార్త :** తల్లికి వందనం కింద విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో ఈ నెల 17వ తేదీన నగదు జమ కానుంది. ఆ మేరకు ఈ పథకాన్ని ఈ నెల 17న సీఎం చంద్రబాబునాయుడు పోలవరం జిల్లా రంపచోడవరంలో ప్రారంభిస్తారని కోట మండల విద్యాశాఖాధికారి-1 మస్తానయ్య తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని 10,600 మంది విద్యార్థులు తల్లికి వందనం పథకం కింద అర్హులని చెప్పారు.

## వసతిగృహాల్లో మెనూ 'చిక్కి'పోయింది

**కోట, జూలై 10 ప్రభాతవార్త :** వసతిగృహాలను ప్రారంభించి ఇప్పటికి నెల రోజులవుతున్నా విద్యార్థులకు చిక్కీలు ఇవ్వడం లేదు. ఇప్పటిదాకా ఒక్క వసతిగృహానికి కూడా సరఫరా చేయలేదు. విద్యార్థుల్లో రక్తహీనత నివారణకు ప్రతిరోజు వాటిని అందించాల్సి ఉంది. మెనూ అమలు చేయకుండా తప్పిస్తుండటంతో సకాలంలో చిక్కీలు ఇవ్వలేని దయనీయ పరిస్థితి ఏర్పడింది. వసతిగృహాల్లోని విద్యార్థులకు సరఫరా చేసే వాటిలో చిక్కీలు మాత్రమే కేంద్రీకృత విధానంలో సరఫరా చేస్తారు. రాష్ట్రస్థాయిలో టెండర్లు పిలిచి ఆ తర్వాత విద్యార్థులకు ఇచ్చే డైట్ చార్జీల్లో ప్రతి విద్యార్థికి రోజుకొక చిక్కీ సరఫరా చేసినట్లు మినహాయిస్తారు. ఈ లెక్కన ఒక చిక్కీకి రోజుకు రూ.3.96 మినహాయించి డైట్ చార్జీలు చెల్లిస్తారు. అంటే ప్రతి విద్యార్థికి చెల్లించే డైట్ చార్జీల్లో నెలకు కొంత కోత విధించి మిగతాది చెల్లిస్తారు. నెల్లూరు జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో సుమారు 4 వేల మంది విద్యార్థులు ఉన్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే పేద బాలికల్లో రక్తహీనత నివారణకు ఉపయుక్తం. ఈ విషయంపై అధికారులను అడగ్గా, ఇంకా జిల్లాలో అమలు చేయలేదని చెప్పారు.

## పెట్రోల్ బంకులపై వాహనదారుల ఆగ్రహం



**ఉదయగిరి, జులై 10, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి పరిసర ప్రాంతాలలోని కొన్ని పెట్రోల్ బంకులలోని నాణ్యతలేని పెట్రోల్, డీజిల్ విక్రయిస్తున్నారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. ఇంధనం నింపిన తర్వాత వాహనాలలో మైలేజ్ తగ్గడంతో పాటు తరుసు సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. సంబంధిత శాఖ అధికారులు, పెట్రోల్ బంకులలో ఇంధన నాణ్యత కొలతలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని కోరారు.

## సర్వర్లు పనిచేయక వినియోగదాలకు ఇక్కట్లు

**బిట్రగుంట జూలై 10 ప్రభాతవార్త** బోగోలు మండలంలో శుక్రవారం రేషన్ షాపు దుకాణాల్లో ఈపాస్ సర్వర్లో పని చేయక వినియోగదారులు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. దీంతో దుకాణాల వద్ద వినియోగదారులు తీవ్ర నిరాశతో విను తిరిగి వెళ్ళిపోయారు. రేషన్ సరుకులు తీసుకునేందుకు మరో ఐదు రోజులు గడువు ఉండగా సర్వర్లు సక్రమంగా పనిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

## దేవస్థానానికి ఇన్వర్టర్ వితరణ




**బిట్రగుంటజూలై10ప్రభాతవార్త:**బోగోలు మేజర్ పంచాయతీలోని శ్రీ చెన్నకేశవ స్వామి, శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానములకు స్వర్గీయ చక్కా కన్నయ్య శ్రేష్టి, శ్రీమతి చక్కా కోటేశ్వరమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు చక్కా నారాయణ, వారి కుటుంబ సభ్యులు18000 రూపాయలు విలు వచేసే అమరాన్ ఇన్వెర్టర్,బాటరీ వితరణగా అందజేశారు. దాతకు ఆలయ ట్రస్టి బచ్చు కృష్ణ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## అంగరంగ వైభవంగా స్వామి-అమ్మవార్ల రావణ వాహన సేవ

**విడవలూరు, జూలై 10 ప్రభాతవార్త:** మండలంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన రామతీర్థంలో వెలసిన శ్రీ కామాక్షి దేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, అలంకరణ సేవలు నిర్వహించారు. రాత్రి స్వామి, అమ్మవార్లు రావణ వాహనంపై గ్రామ వీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగారు. అడుగడుగునా భక్తులు హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకుంటూ స్వామివారిని దర్శించుకున్నారు. మంగళ వాయిద్యాలు, శివనామస్మరణల మధ్య సాగిన వాహన సేవ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ రోజు ఉత్సవాలకు ఉభయకర్తలుగా గౌడ సంఘం సభ్యులు వ్యవహరించారు. ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీకాంత్ శర్మ, శ్రీనివాస శర్మ, జూనియర్ అసిస్టెంట్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రశేఖరంపురంలో ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన

**:జెడ్పీ డిప్యూటీ సీఈవో వై. బ్రహ్మయ్య**



**కొడవలూరు, జూలై 10 ప్రభాతవార్త:** కొడవలూరు మండలంలోని కమ్మపాలెం పంచాయతీ పరిధిలోని చంద్రశేఖరంపురం గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను జిల్లా పరిషత్ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వై. బ్రహ్మయ్య శుక్రవారం పరిశీలించారు. అనంతరం గ్రామ ప్రాథమిక పాఠశాలలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తిచేసేందుకు అన్ని శాఖల అధికారులు, బీఎల్‌ఓలు, అంగన్వాడీ, వైద్యశాఖ సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరుకు ఫారాలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, అందిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి నమోదు చేయాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి పరిశీలనతో ప్రక్రియను వేగవంతం చేసి ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. సమీక్ష సమావేశంలో స్థానిక ఎంపీడీవో వెంకట సుబ్బారావు, ఐసీడీఎస్ నార్త్ రాజుపాలెం సెక్టార్ సూపర్వైజర్ నాగభూషణమ్మ, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 74.45 శాతానికి ఎస్ఐఆర్ డిజిటైజేషన్

**తహశీల్దార్ కె.స్ఫూర్తిరెడ్డి**




**కొడవలూరు, జూలై 10 ప్రభాతవార్త:** మండలంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో డిజిటైజేషన్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మొత్తం 41,244 మంది ఓటర్లకు గాను 40,981 ఈఎఫ్‌లు అందజేయడంతో 99.4 శాతం పురోగతి నమోదైంది. శుక్రవారం ఒక్కరోజే 58 ఈఎఫ్‌లు అందజేశారు. మరో 335 ఈఎఫ్‌లను డిజిటైజ్ చేయడంతో మొత్తం 30,705 ఈఎఫ్‌లు డిజిటైజ్ కాగా, పురోగతి 74.45 శాతానికి చేరుకుంది. సూపర్వైజర్ల వారీగా కె. మస్తాన్‌బాబు పరిధిలో అత్యధికంగా 80.49 శాతం డిజిటైజేషన్ నమోదైంది. పి. రామ్ హరీష్ పరిధిలో 78.41 శాతం, ఆర్. అశ్విన్ పరిధిలో 74.04 శాతం, ఎం. రామగాయత్రి పరిధిలో 72.04 శాతం, ఏవీడీ రామప్రసాద్ పరిధిలో 68.22 శాతం డిజిటైజేషన్ నమోదైంది. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసేందుకు అధికారులు, బీఎల్‌ఓలు సమన్వయంతో పనిచేస్తున్నారని తహశీల్దార్ తెలిపారు.

# ఘనంగా మంత్రి ఆనం జన్మదిన వేడుకలు



**చేజర్ల, జులై 10, ప్రభాతవార్త** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి 75వ జన్మదిన వేడుకలను చేజర్ల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుక్ర వారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో ఉన్న అభయ ఆంజనేయస్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆయురా రోగ్యాలతో, ప్రజలకు మరింత సేవ చేసేలా ఉండాలని ప్రార్థించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బాణసంచా కాల్చి హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఆనం నాయకత్వం వర్ధిల్లాలి, ఆనం మా ప్రాణం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నాయకత్వంలో చేజర్ల మండలం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని పేర్కొన్నారు. మండలంలోని గ్రామాలకు సీసీ రోడ్లు, దేవాలయాల అభివృద్ధి, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు భారీ ఎత్తున నిధులు మంజూరు చేసి అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. గతంలో ఆత్మకూరు నియోజకవర్గంలోని చేజర్ల మండలానికి వెళ్లేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని గుర్తు చేశారు. అయితే అప్పారావుపాలెం గ్రామం సమీపంలో సుమారు రూ.100 కోట్లకు పైగా వ్యయంతో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడంతో రాకపోకలు సులభతరమ య్యాయని తెలిపారు. ప్రస్తుతం ఆత్మకూరుకు కేవలం 20నిమిషాల్లో చేరుకునే అవకాశం ఏర్పడిందని, ఇది మంత్రి ఆనం కృషి ఫలితమేనని అన్నారు. అలాగే మండలంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని, దేవాలయాల పునర్నిర్మాణం, సీసీ రోడ్లు, మౌలిక వసతుల కల్పన వంటి పలు పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని తెలిపారు. ఇంకా మూడేళ్లపాటు మంత్రి ఆనం నాయకత్వంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి చేజర్ల మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీలు అన్నలూరు శ్రీనివాసులు నాయుడు, రావి పెంచలరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొమ్మి సిద్దుల నాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు షేక్ సిరాజుద్దీన్, సొసైటీ అధ్యక్షుడు బూదల్ల వీరరాఘవరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తలపన్నేని జయం తులు నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అచ్చాల నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ కొమ్మి రమేష్ నాయుడు, మోదేపల్లి పెంచ లనాయుడు, మాజీ సర్పంచ్ రావి లక్ష్మీ నర్సా రెడ్డి, మాజీ సర్పంచ్ గోనుగుంట రాంబాబు, గొల్లపల్లి 24 ఎల్ సోమశిల కాలువ అధ్యక్షుడు ఉడత హజరత్తయ్య, బీసీ నాయకుడు చీర్ల వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్, భారత్ మహాసేన అధ్యక్షుడు జువ్వి గుంట బాబు, ఎస్సీ సెల్ నాయకుడు సోమవర పు హజరత్ అయ్యా, ఏబీసీ బాబు, రామానాయుడులు పాల్గొన్నారు.



## మంత్రి ఆనంకి శుభాకాంక్షలు తెలిపిన నేతలు

**సంగం జులై 10 ప్రభాతవార్త** దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి జన్మదిన సందర్భంగా సంగంమండలం వెంగారెడ్డిపాళెం టిడిపి నాయకులు ఆనంప్రసాద్‌రెడ్డి, అన్నారెడ్డిపాళెం నీటి సంఘం అధ్యక్షులు సూరా శ్రీనివాసులురెడ్డి, చెర్లో వంగల్లు టిడిపినాయకులు పగడాల రఘురామయ్య మంత్రికి పుష్పగుచ్ఛం ఇచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## వెంగారెడ్డిపాళెం పాఠశాలలో ఆనం జన్మదిన వేడుకలు

**సంగం జులై 10 ప్రభాతవార్త** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలోని మెయిన్ పాఠశాలలో మాజీ సర్పంచ్,టిడిపి నాయకులు ఆనం ప్రసాద్‌రెడ్డి నేతృత్వంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.పిల్లల చేత కేకును కోయించారు. సాయిబాబాగుడిలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి పేరు మీదు పూజలు చేయించారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రోజారమణి, సహోపాధ్యాయులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి జన్మదిన వేడుకలు







**అనుమసముద్రంపేట, జులై10, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఏఎస్‌పేటలో శుక్రవారం రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి 75వ జన్మదిన వేడుకలను స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీహజరత్ స య్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్‌ర సూల్ స్వామివారి దర్గాలో స్వామి, అమ్మవార్ల సమాధులపై పూలచద్దర్లు ,దుప్పట్లు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆయురా రోగ్యాలతో ఉండాలని, ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని ప్రసాదించాలని ప్రార్థించారు. అనంతరం స్థానిక సచి వాలయం వద్ద భారీ కేక్‌ను కట్‌చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అలాగే అన్నదాన కార్యక్రమం, రక్తదాన శిబిరాన్ని నిర్వహించి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎడ్యుకేషన్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ , మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు, మండల టిడిపి ఉపాధ్యక్షుడు పులిమి సుధాకర్‌రెడ్డి, రాజవోలు సొసైటీ అధ్యక్షుడు కాటంరెడ్డి నర్శింహారెడ్డి,, జిల్లా మాజీ తెలుగుయువత అధ్యక్షులు ఏలూరి మాల్యాద్రినాయుడు, చిరమన మాజీ సర్పంచ్ కంచర్ల శ్రీహరినాయుడు, మండల టిడిపి మైనార్టీ సీనియర్ నాయకులు షేక్ జిలానీబాషా, మాజీ ఎంపిటిసి సభ్యులు షేక్ షబ్బీర్‌బాషా, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్‌బాషా, మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాలుగు నెలలుగా అందని వేతనాలు ఇబ్బందుల్లో కాంట్రాక్టు ఉద్యోగులు

**కోట,జులై 10 ప్రభాతవార్త** జిల్లాలో పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న స్టాఫ్‌నర్సులు, ఫార్మసిస్టులు,ల్యాబ్ టెక్నీషియన్లకు నాలుగు నెలలగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్ని సార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఉపయోగం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో 90 ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి.జిల్లాలో సూమారు 450 మంది వరకు పని చేస్తున్నారు. గడిచిన నాలుగు నెలలుగా జీతాల విడుదలలో జాప్యంతో కుటుంబ పోషణకు అప్పులు చేయాల్సి వస్తుందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీతాల విడుదల కోరుతూ ఇప్పటికే మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ జేఏసీ నాయకులు పలుసార్లు జిల్లా ఉన్నతాధికారుకు ,రాష్ట్ర స్దాయి అధికారులకు వినతి పత్రాలు అందజేసినా ప్రయోజనం లేదని వాపోతున్నారు.

# సర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### తెదేపా నాయకులు జలీల్ ఆహ్మద్



**కోట,జులై 10 ప్రభాతవార్త** భారత ఎన్నికల సంఘం ఓటరు జాబితాలో సవరణ కోసం తీసుకొచ్చిన ' సర్ ' ప్రక్రియలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెదేపా జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షెక్. జలీల్ ఆహ్మద్ కోరారు.ఆయన శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఓటరు జాబితాలో సవరణ కోసం తీసుకొచ్చిన ప్రక్రియలో ప్రతి ఒక్కరు భాగ స్వాములై ఓటుహక్కును కాపాడుకోవాలన్నారు. గూడూరు నియోజ కవర్గంలో ఓటరు నమోదు కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేయడానికి శాస న సభ్యులు డాక్టర్ పాశిం సునిల్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారన్నారు.ప్రతి ఓటరూ అధికారులకు పూర్తి స్దాయి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ ప్రక్రియలో నిరంతరం పని చేస్తున్న అధికారులను జలీల్ ఆహ్మద్ అభినిందించారు. ఓటరు నమోదుకు కావలసిన వివరాలను అందించాల్సిన బాధ్యత ప్రజల పై ఉందన్నారు.ఆయన వెంట ముధు యాదవ్, ఎంపిటిసీలు షంషద్దీన్,డి.సురేష్,తదితరులు ఉన్నారు.

## కార్మికుల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకే శిబిరాలు ఏర్పాటు



**కోవూరు, జూలై 10 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడులోని ఏపీఎస్‌ఆర్టీసీ జోనల్ వర్క్‌షాప్‌లో శుక్రవారం మెడికవర్ ఆస్పత్రి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావులు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీలో పని చేస్తున్న ఉద్యోగుల్లో ఆరోగ్యంపై మరింత అవగాహన పెంచేందుకే ఇటువంటి ఉచిత శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇటువంటి శిబిరాలను తరచుగా నిర్వహించేలా ఇప్పటికే ప్రణాళికలు కూడా రూపొందించడం జరిగిందన్నారు. సీనియర్ సర్జన్ డాక్టర్ ఏవీ రెడ్డి మాట్లాడుతూ వెన్నునొప్పిని నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభదశలోనే పరీక్షలు చేయించుకుంటే చాలా సమస్యలను సులువుగా నివారించుకోవచ్చన్నారు. సరైన జీవన శైలి, వ్యాయామం, వెన్నుముఖకు ఎంతో అవసరం అన్నారు. ఈ సందర్భంగా ఈ వైద్య శిబిరంలో సేవలు అందించిన వైద్యులను జోనల్ చైర్మన్ సురేష్‌రెడ్డి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ మనోహర్‌రెడ్డి, డాక్టర్ నితీష్ పగడాల, డాక్టర్ ఎన్. అభినవ్‌రెడ్డి, డాక్టర్ పెంచలప్రసాద్, డాక్టర్ కిరణ్మయి, ఆర్టీసీ జోనల్ వర్క్‌షాప్ డబ్లూఎం ఎం. శ్రీనివాసరావు, ఏడబ్ల్యూ రాంబాబు, ఎంఎస్ టీటీ నాగేశ్వరరావు, అసోసియేషన్ నాయకులు ఎం. ఎల్లయ్య, టి. రమేష్, జి. చెన్నయ్య, తదితరులు ఉన్నారు. ఈ శిబిరంలో జోనల్ వర్క్‌షాప్‌లో పనిచేస్తున్న కార్మికులు వైద్య పరీక్షలు నిర్వహించుకుని మందులు అందుకున్నారు.



## ఆయుష్‌లో అనేక మొండి రోగాలు నయం చేసే మందులు



**కోవూరు, జూలై 10 ప్రభాతవార్త :** ఆర్టీసీ జోనల్ వర్క్‌షాప్‌లో శుక్రవారం నిర్వహించిన మెగా వైద్య శిబరంలో ఆయుష్ క్యాంప్ కూడా నిర్వహించి అం దులో ఆయుర్వేదం, హోమియోపతి మందులను సంబంధించి ఆరోగ్య పరీ క్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. హోమియో వైద్యు లు డాక్టర్ కరుణాకర్, ఆయుర్వేద వైద్యులు డాక్టర్ హేమంత్ బాబులు మాట్లాడుతూ ఆయుష్‌లో అనేక మొండి రోగాలు నయం చేసే మందులు ఉన్నాయని ఇటువంటి శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోఆర్టీసీ జోనల్ వర్క్‌షాప్ డబ్లూఎం ఎం. శ్రీని వాసరావు, ఏడబ్ల్యూ రాంబాబు, ఎంఎస్ టీటీ నాగేశ్వరరావు, అసోసియేషన్ నాయకులు ఎం. ఎల్లయ్య, టి. రమేష్, జి. చెన్నయ్య, తదితరులు ఉన్నారు. ఈ శిబిరంలో జోనల్ వర్క్‌షాప్‌లో పనిచేస్తున్న కార్మికులు వైద్య పరీక్షలు నిర్వహించుకుని మందులు అందుకున్నారు. ఆయుష్ ఉద్యోగులు సుజాత, మల్లన్న, రామకృష్ణ, విప్లవకుమారి, తదితరులు ఉన్నారు.

# నిబంధనలకు పాతర.. విద్యార్థుల ప్రాణాలతో ఆట

**- కొడవలూరు మండలం రేగడిచెలిక లో ప్రైవేటు పాఠశాల యజమాన్యం తీరుపై ఆగ్రహం**
**- మామూళ్ల మత్తులో విద్యాశాఖ.. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు**



**కొడవలూరు,జూలై 10 ప్రభాతవార్త:** చదువుల తల్లి ఒడిలో ఉండాల్సిన విద్యా ర్థులు, నేడు అభద్రతాభావం మధ్య కాలం గడుపుతున్నారు. నిబంధనలను తుంగలో తొక్కి, కనీస వసతులు కల్పించ కుండా సాగుతున్న ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం తీరు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. రేగడిచెలిక గ్రామంలోని ఈ విద్యాసంస్థలో జరుగుతున్న అక్రమాలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా, విద్యాశాఖ అధికారులు మాత్రం మామూళ్ల మత్తు లో తూగుతూ చోద్యం చూస్తున్నారు.

**- నిబంధనలకు పాతర.. నిలువు దోపిడీ..** ఈ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా వసతులు లేవు. అనుమతించిన దానికంటే ఎక్కువ మంది విద్యార్థులను చేర్చుకుని, అధిక ఫీజులు వసూలు చేస్తూ యాజమాన్యం నిలువు దోపిడీకి పాల్పడుతోంది. ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనల బోర్డును కూడా ప్రదర్శించకుండా కనీస పారదర్శకతను సైతం పాటించడం లేదు. పాఠశాల ప్రాంగణంలో ఉండాల్సిన క్రీడా మైదానం నామరూపాల్లేకుండా పోయింది. చివరకు స్కూల్ వ్యాన్ల పార్కింగ్ స్థలాన్నే క్రీడా ప్రాంగణంగా చిత్రీకరిస్తూ, అధికారులనే మభ్యపెడుతున్నారంటే యాజమాన్యం ఎంతటి ధీమాతో ఉందో అర్థం చేసుకోవచ్చు.

**- విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం** స్కూల్ ఆవరణలో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడుతుంటే, వాటి కిందనే స్కూల్ బస్సులను పార్కింగ్ చేస్తున్నారు. ఏ చిన్న పొరపాటు జరిగినా విద్యార్థుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్నా, యాజమాన్యానికి మాత్రం వసూళ్లపై ఉన్న శ్రద్ధ.. విద్యార్థుల భద్రతపై లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆటలకు స్థలం లేక విద్యార్థులు శారీరక దృఢత్వానికి దూరమవుతున్నారు.

**- పాతుకుపోయిన అధికారుల మౌనం** ఈ అక్రమాలకు ప్రధాన కారణం విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యమేనన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఒకే మండలంలో ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తూ పాతుకుపోయిన అధికారులు, యాజమాన్యంతో కుమ్మక్కయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. ఒకరి తప్పులను ఒకరు ఎత్తిచూపుకుంటే, తమ బండారం బయటపడుతుందని భయపడే ఈ దొంగల బంధం వల్ల, అమాయక విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోంది.

**- స్థానికులమే కావడం వల్లనే చర్యలు తీసుకోవడం లేదని** ఇతర ప్రాంతాల అధికారులు వస్తేనే ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, తనిఖీలు చేపట్టాలని, నిబంధనలు పాటించని పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.





# ఎస్ఐఆర్ ప్రక్రియ 100శాతం పూర్తి చేయాలి : కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, జులై 10 ప్రభాతవార్త :** నిర్దేశించిన సమయంలోపు తప్పనిసరిగా వందశాతం ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యేలా ప్రతి ఒక్కరూ నిబద్ధతతో విదులు నిర్వ హించాలని కమిషనర్ ఆదేశించారు. శుక్రవారం నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ .నందన్ స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం సచివాలయం కుక్కులగుంట మహాలక్ష్మమ్మ దేవాలయం సచివాలయం, పినాకిని పార్కు సచివాలయం, అర్చన సినిమా హాళ్ళ సమీపంలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంతాలలో జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమ పురోగతిని సూపర్‌వైజర్లు, బూతులెవల్ అధికారులతో శుక్రవారం సమీక్షించారు. సచివాలయాల పరిధిలోని పోలింగ్ స్టేషన్‌లో ఎస్ఐఆర్ నమోదు శాతం పరిశీలించి సంబంధిత బిఎల్‌ఓలతో మాట్లాడి ఓటర్ల నమోదు డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎదురవుతున్న స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డిజిటలైజేషన్ ప్రక్రియ ద్వారా అర్హులైన పత్రి ఒక్కరికి సమగ్ర ఓటరు జాబితాలో స్తానం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఐఆర్ ప్రక్రియపై క్షేత్రస్థాయిలో చేపట్టాల్సి న వివిధ అంశాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కారక్రమంలో సూపర్‌వైజర్లు రవి, నాజర్, అజయ్, శరత్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ రషీద్‌ని సత్కరించిన అమర



**కావలి, జులై 10 ప్రభాతవార్త :** కావలి మున్సిపల్ కమిషనర్‌గా నూతన బాధ్యతలు చేపట్టిన అబ్దుల్ రషీద్‌ను శుక్రవారం టిడిపి పట్టణ మాజీ అధ్యక్షులు, మూడవ క్లస్టర్ కోకన్వనర్ అమర వేదగిరి సుబ్బరాయుడుగుప్త మర్యాదపూర్వకంగా కలసి దుశ్శాలవాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. పట్టణంలోని పలు విషయాలపై చర్చించడం జరిగింది.

## పవన్‌కళ్యాణ్‌పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదు





**కావలి, జులై 10 ప్రభాతవార్త :**జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ తెలిపారు. జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మట్లాడుతూ ప్రతి ఒక్కరూ పవన్‌కళ్యాణ్‌ను తిడితే గుర్తింపు వస్తుందని, వారిని తిట్టడం ఆనవాయితీగా మారిపోయిందని తదెలిపారు. ఇటీవల జైభీమ్‌రావు పార్టీ అధ్యఒఉలు జడ శ్రావన్‌కుమార్ మాట్లాడిన తీరు సరైనది కాదన్నారు. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే మంచిదని హితువు పలికారు. క్రైస్తవ సభలో క్రైస్తవుల గురించి మాట్లాడాలి కాని ప్రశ్న రావణ్ అనే వ్యక్తిచేత మాట్లాడించడం ఏంటని ప్రశ్నించారు. ఒక డిప్యూటి సిఎం, జనసేన పార్టీ వ్యవస్తాపకులు పవన్‌కళ్యాణ్‌ను దూసించేస్థాయి శ్రావన్‌కు లేదన్నారు. పవన్‌కళ్యాణ్‌జోలికి వస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు పొబ్బ సాయివిటల్, వీర మహిళలు, కందేపి లక్ష్మి, కందుల లక్ష్మి, కవిత అక్కిలిగుంట, హెలెన్, లిఖిత తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ఐగా బాధ్యతల స్వీకరణ



**వింజమూరు, జూలై 10, ప్రభాతవార్త** వింజమూరు పోలీస్ స్టేషన్‌లో కొత్తగా ఏఎస్ఐగా జి.రవిచంద్ర కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇందుకూరుపేట పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై వింజమూరుకు వచ్చిన రవిచంద్ర కుమార్‌కు స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం స్టేషన్ ఎస్ఐ మాదాల ఉమామహేశ్వరరావుని కలిసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో కచ్చితంగా ఉంటానని, ఉన్నతాధికారుల ఆదేశాలను అనుసరించి చట్టబద్ధంగా విధులు నిర్వహిస్తానని తెలి పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని చెప్పారు. స్టేషన్ సిబ్బంది సహకారంతో వింజమూరు పరిధిలో శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువ అవుతానని రవిచంద్ర కుమార్ అన్నారు.

## నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం

### పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.



**నెల్లూరు, జూలై 10, ప్రభాతవార్త** ప్రతి రోజు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ ప్రజలకు ఉదయం 7గంటల నుండి రాత్రి 8గంటల వరకు నిత్యం ప్రజలకు అందు బాటులో ఉంటున్నాము. రాష్ట్రముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి మ ధ్యాహ్నం 12 గంటల వరకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది, కావున ప్రజలందరూ కూడా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుకుంటున్నాము. వివిధ సమస్యలతో వస్తున్న ప్రజా సమస్యల పరిష్కారం వేగవంతం చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాము. ప్రజల సూచనలు, సలహాల మేరకే నెల్లూరు రూరల్ లో అభివృద్ధి పనులు సాగుతున్నాయి. ఇంత మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వా నికి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి మీ అందరి ఆశీస్సులు ఎల్లప్పుడూఉండాలి. పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జు జలదంకి సుధాకర్, పఠాన్ సాబీర్ ఖాన్, టీడీపీ నాయకులు పిండి సురేష్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇంచార్జ్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ గ్రీవెన్స్ సెల్ ఇంచార్జ్ మంగళపూడి భాస్కర్ రెడ్డి పాల్గొనారు.

## కోవూరు ఎమ్మెల్యే పరామర్శలు



**కోవూరు, జూలై 10 ప్రభాతవార్త :** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి శుక్రవారం కోవూరులోని శాంతినగర్‌కు చెందిన సుభాష్ సేవా సంఘం అధ్యక్షులు దేవిరెడ్డి సురేష్‌రెడ్డిని పరామర్శించారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో సురేష్‌రెడ్డికి కాలు విరిగి శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సురేష్‌రెడ్డి నివాసానికి వెళ్లి పరామర్శించి ఆయన ఆరోగ్యపరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును, వైద్యులు అందిస్తున్న చికిత్సను అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జునరెడ్డి, చెన్నకేశవ రెడ్డి, తదితరులు ఉన్నారు. అనంతరం శాంతినగర్‌లో ఉన్న పార్టీ సీనియర్ నాయకులు పరంధామిరెడ్డి ఇటీవల పాము కాటుకు గురై ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ మేరకు ఆయనను కూడా పరామర్శించి యోగక్షేమాలను ఆరా తీశారు. అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే సీనియర్ నేతలకు తాము ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తామని, ఏ అవసరం ఉన్నా సంప్రదించాలని భరోసా ఇచ్చారు.

## వీపీఆర్ ఆరోగ్య నేత్ర ప్రజలకు ఉపయోగకరం



**కోవూరు, జూలై 10 ప్రభాతవార్త :** వీపీఆర్ ఫౌండేషన్ అధినేతలు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఏర్పాటు చేసి వీపీఆర్ నేత్ర కార్యక్రమం పేద ప్రజానీకానికి ఎంతో ఉపయోగకరమని పట్టణ పార్టీ అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి అన్నారు. కోవూరులోని గుమ్మలదిబ్బ గ్రామంలో శుక్రవారం వీపీఆర్ నేత్ర కంటి పరీక్షల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే అనేక సామాజిక సేవా కారక్యక్రమాలు చేపట్టిన వీపీఆర్ దంపతులు రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా వీపీఆర్ నేత్ర పథకాన్ని ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలు కూడా వారికి పంపిణీ చేశారు. ఇటువంటి మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన వీపీఆర్ దంపతులు మన జిల్లాకు దొరకడం ఎంతో అదృష్టమన్నారు. శనివారం నుంచి నాలుగు రోజుల పాటు కోవూరు పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల్లో వీపీఆర్ నేత్ర శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఆయా ప్రాంత ప్రజలు ఈ శిబిరాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోవూరు నీటి సంఘం ఉపాధ్యక్షుడు గాదిరాజు సుధాకర్, సురేంద్రరెడ్డి, చెన్నకేశవరెడ్డి, తదితరులు ఉన్నారు.

